ఏడాదిగా కొడంగల్‌లో యుద్ధం



రైతు దీక్ష సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

- ఓట్లేసి గెలిపించిన రేవంత్ ఎవరి కోసం పని చేస్తున్నారు?
- కుటుంబ సభ్యులకు వందల వేల కోట్లు దోచిపెట్టేందుకు భూములు గుంజుకుంటున్నారు
- లగచర్లలో పచ్చని వరి పంటలు ఉంటే తొండలు గుడ్లు పెడుతున్నాయా?
- కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ మంత్రి కోసం కొత్త లిఫ్ట్
- దామరగిద్దలో మరో యుద్ధం
- కోస్గి రైతు నిరసన దీక్షలో కేటీఆర్

మహబూబ్‌నగర్/కోస్గి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లో ఏడాదిగా కురుక్షేత్ర యుద్ధం జరుగుతోందని, భూముల కోసం లగచర్ల ప్రజలు ప్రభుత్వంతో పోరాడి విజయం సాధించారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. దుర్యోధనుడు ఆనాడు పాండవులను వాళ్ల ఊళ్లో నివ్వకుండా అడవులకు పంపించాడని, ఏడాది కాలంగా రేవంత్‌రెడ్డి కూడా తమ తండాలలో ఆడబిడ్డలను ఉండనివ్వకుండా అర్ధ రాత్రి పుట్టకొకరు, చెట్టుకొకరన్నట్లు ఉరికించారన్నారు. భూములను గుంజుకోవడానికి వస్తే మర్ల పడి కొట్లాడింద్రని, మీ పోరాటం గొప్పదని చెప్పారు. సోమవారం కోస్గిలో నిర్వహించిన రైతు నిరసన దీక్షకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. తమ ప్రాంత ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయితే ఈ ప్రాంతం బాగుపడుతుందని ఓట్లేసి గెలిపిస్తే.. గెలిచి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి 14 నెలలుగా ఎవరికోసం పని చేస్తున్నారని ప్రశ్నించారు. అనుముల అన్నదమ్ములు, అల్లుడు, బామ్మర్దులు, అదాని కోసం పేదల భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కుటుంబ సభ్యులకు వందలు, వేలకోట్లు దోచిపెట్టేందుకు భూములు గుంజుకుంటున్నారని చెప్పారు. లగచర్ల గ్రామ పరిధి ప్రారంభం అని పెద్ద బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడినుంచి దారి పొడవునా పచ్చని వరి పైర్లు పరుచుకున్నాయన్నారు. వాటిని చూస్తే ఎంతో సంతోషమేసిందని, పంటలు పండే ఇలాంటి భూములను ముఖ్యమంత్రి తొండలు గుడ్లు పెట్టని భూములని అనడం బాధాకరమన్నారు. లగచర్ల భూములను కాపాడుకునేందుకు పోరాటం చేస్తే 70 మందిపై కేసులు పెట్టారన్నారు. అందులో కాంగ్రెస్, బీజేపీ వాళ్ల పేర్లు కట్ చేసి బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డితోపాటు 40 మందిపై కేసులు పెట్టి, 40 రోజులు జైల్లో పెట్టారన్నారు. కొడంగల్ ప్రాంతానికి రూ.4,350 కోట్లతో నీళ్లు తెస్తానని కొత్త ప్రచారం తెస్తున్నారన్నారు. ఆ ప్రాజెక్ట్ కేవలం కమీషన్‌లు, కాంట్రాక్టర్ మంత్రి కోసం మాత్రమే తప్ప మీకు నీళ్లివ్వడానికి కాదన్నారు. పాలమూరు-రంగారెడ్డి పథకంలో లక్షా యాభైవేల ఎకరాలకు నీళ్లిచ్చే సొలత్ కేసీఆర్ పెట్టారని, 90 శాతం పనులు పూర్తయ్యాయని, మరో 10 శాతం పనులు చేస్తే నీళ్లు వస్తాయన్నారు. అలా చేయకుండా కమీషన్‌ల కోసం కొత్త లిఫ్ట్ పెట్టి, జూరాల నుంచి నీళ్లు తెస్తానని పక్కా జూటా మాటలు చెబుతున్నారన్నారు. ప్రజలు ఆ మాటలను నమ్మొద్దని కోరారు. దామరగిద్ద తండాలో 100 ఎకరాల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మా నాయకులు చెబుతున్నారని, దామరగిద్దకు కూడా వస్తామన్నారు. అక్కడా యుద్ధం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మీటింగ్‌కు రాకుండా రైతులకు రాత్రి అన్ని గ్రామాలలో చికెన్ దావత్‌లు ఏర్పాటు చేశారట అని, అయినా కూడా అధిక సంఖ్యలో తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ వాళ్ల డబ్బులు మస్తుగ సంపాదిస్తున్నారని, వాళ్ల దావత్‌లు ఇచ్చినా, డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ ఓటు మాత్రం కారుకే వేయాలన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి ఎవరు కావాలని.. కేసీఆర్ కావాలా

(మిగతా 6లో..)



సభకు హాజరైన రైతులు

ఎన్నికల సామగ్రి పంపిణీకి సిద్ధం

- 13 నుంచి మండలాలకు అందజేత
- సెట్‌ల వారీగా విభజిస్తున్న సిబ్బంది



పంపిణీకి సిద్ధంగా ఉన్న ఎన్నికల సామగ్రి

మహబూబ్‌నగర్, న్యూటౌన్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల సామగ్రిని మండలాలకు పంపిణీ చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 11, 12 తేదీలలో ఆర్‌వోలకు, ఏఆర్‌వోలకు, స్టేజ్-2 అధికారులకు ఎన్నికల నియమావళిపై శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం 13వ తేదీ నుంచి మండలాలకు సామగ్రిని తరలించనున్నారు. అందులో పోలింగ్ ఏజెంట్ల ఫారాలు, సర్పంచు, వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలు, ఏజెంట్ ఐడీ, పీవో, ఏపీవో, పోలింగ్ ఏజెంట్లు, అదనపు పోలింగ్ అధికారుల ఐడీ కార్డులు, నామినేషన్ ఉపసంహరణ పత్రాలు, పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాతో పాటు మొత్తం 29 చట్టబద్ధమైన సామగ్రి, 25 చట్టబద్ధత లేని సామగ్రిని అందించనున్నారు. చట్టబద్ధతతో కూడిన సామగ్రి పరిధిలోకి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌కు సంబంధించిన ఇతర సామగ్రి ఉంటాయి. వాటిని ఎన్నికల అనంతరం తిరిగి జిల్లా పంచాయతీ కార్యాలయానికి మండలాల అధికారులు అప్పగించాల్సి ఉంటుంది. చట్టబద్ధం కాని సామగ్రి కిందకు స్టేషనరి, ఇంక్‌సీసాలు, పెన్నులు తదితరాలు వస్తాయి.

మండలాల వారీగా సిద్ధమౌతున్న సామగ్రి

అన్ని ఫారాలు, సామగ్రిని గ్రామ పంచాయతీల ప్రకారం సిబ్బంది రెడీ చేస్తున్నారు. రెండు రోజులుగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. 13 తేదీన వాటిని మండలాలకు పంపిణీ చేయనున్నారు. అందు కోసం ఇతర శాఖల నుంచి అదనపు సిబ్బందిని తెప్పించారు. సామగ్రి పంపిణీ అయ్యే వరకు పంచాయతీ సిబ్బందితో కలిసి వారు పని చేయనున్నారు.

సామగ్రి పంపిణీకి సిద్ధం చేస్తున్నాం

జిల్లాలోని 16 మండలాలకు ఈ నెల 13 నుంచి ఎన్నికల సామగ్రి పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నాం. సామగ్రిలో చట్టబద్ధత గల సామగ్రి ఎన్నికల అనంతరం ఆయా మండలాల అధికారులు తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. చట్టబద్ధత లేని సామగ్రి ఎన్నికల అనంతరం మండలాల అవసరాల మేరకు వినియోగించుకునే వెసులుబాటు ఉంటుంది. బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ పూర్తయ్యింది. వాటిని ఎన్నికల నోటిఫికేషన్ వెలవడి, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మాత్రమే పంపిణీ చేస్తాం.

- పార్థసారథి, డీపీవో

వసతుల కల్పనపై దృష్టి

జిల్లాలోని 3,674 పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలకు మేరకు ఎన్నికల నోడల్ అధికారులు దృష్టి సారిస్తున్నారు. కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీటి సౌకర్యం, ర్యాంపుల ఏర్పాటు, మెడికల్ కిట్‌లు, పరిసరాల పరిశుభ్రత తదితరాలు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు చెబుతున్నారు. వారి సూచనల మేరకు పోలింగ్ కేంద్రాల వారీగా ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు.



ఫారాలను వేరు చేస్తున్న సిబ్బంది

అధికారులను అభినందించిన కలెక్టర్



గోల్డ్ గార్డ్ అవార్డు, సర్టిఫికెట్‌తో కలెక్టర్ విజయేందిర బోయి, అధికారులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే గార్డెన్ ఫెస్టివల్‌లో మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కార్యాలయ గార్డెన్‌కు గోల్డ్ గార్డ్ అవార్డు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం అభినందించారు. ఈ అవార్డును ఈ నెల నాల్గో తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల పబ్లిక్ గార్డెన్‌లో హార్టికల్చర్ డీడీ వేణుగోపాల్ కలెక్టర్ తరఫున అందుకున్నారు. 2024 సంవత్సరానికి గాను ఎనిమిదో గార్డెన్ ఫెస్టివల్‌లో జిల్లాకు అవార్డుతో పాటు, సర్టిఫికెట్ వచ్చింది. ఈ సందర్భంగా గార్డెన్ నిర్వహణకు కృషి చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, డీఆర్‌వో వీవీ రవికుమార్, కలెక్టరేట్ ఏవో శంకర్, జుమ్మేదార్ నరేందర్, గార్డెన్ నిర్వహణ సిబ్బందిని కలెక్టర్ అభినందించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, హార్టికల్చర్ డీడీ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

లోపలి పేజీల్లో..

పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సర్వే పూర్తి చేయాలి

- చట్ట విరుద్ధంగా ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- మల్టీజోన్-2 ఐజీపీ సత్యనారాయణ
- నారాయణపేటలో సమీక్ష

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మొదటి దశ భూ సర్వేను పూర్తి చేయాలని మల్టీజోన్-2 ఐజీపీ సత్యనారాయణ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నారాయణపేటకు వచ్చిన ఆయనకు జోగుళాంబ జోన్-7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. అనంతరం నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సర్వేపై చర్చించారు. ఈ సందర్భంగా మల్టీ జోన్-2 ఐజీపీ సత్యనారాయణ మాట్లాడుతూ పథకం కోసం ఎల్ఏఆర్ఆర్ యాక్టు-2013 ప్రకారం భూసర్వే చేయడం జరుగుతుందన్నారు. సర్వే చేసే సమయంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రేరేపించినట్లు రుజువైతే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. సర్వే సమయంలో భూమి లేని వాళ్లే ఆటంకం కల్గిస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజులలోపు నారాయణపేట ఆర్డీవో, కలెక్టర్‌కు చెప్పాలన్నారు.



ఐజీపీ సత్యనారాయణకు మొక్కను అందిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రజలకు చేరువ అయ్యేందుకే..

- జడ్చర్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో పోలీసు శాఖ ప్రజావాణి
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి
- బాధితుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



జడ్చర్లలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా ఓ బాధితుడితో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

జడ్చర్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకే సోమవారం జడ్చర్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించినట్లు ఎస్పీ జానకి తెలిపారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె బాధితుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మహిళల భద్రతపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టిసారిస్తోందన్నారు. ఎవరైనా వేధింపులకు గురైతే డయల్ 100 లేదా జిల్లా మహిళ హెల్ప్‌లైన్ నంబర్ 8712659365లకు ఫోన్ చేయాలన్నారు. షీ టీమ్స్, మహిళ పోలీస్ విభాగం మరింత చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు పోలీసుశాఖ అందుబాటులో ఉంటుందని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎవరైనా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నా, నేరస్థులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణిలో 11 వినతిపత్రాలను స్వీకరించినట్లు చెప్పారు. ప్రతీ నెల చీటీ డబ్బులు కట్టించుకుని, గడువు ముగిసినా డబ్బులు ఇవ్వలేదంటూ ఓ చిట్‌ఫండ్‌పై పట్టణానికి చెందిన శ్రీశైలం ఫిర్యాదు చేశాడు. అలాగే భూ వివాదాలు, కుటుంబ కలహాలు, నేర నియంత్రణ, మహిళా భద్రత తదితర అంశాలపై ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి, రూరల్ సీఐ నాగార్జునగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

వర్కర్స్ కావలెను.

వెల్డర్స్ మరియు గ్యాస్‌కట్టర్స్ పనిచేయుటకు అనుభవజ్ఞులైన వర్కర్స్ కావలెను. సంప్ర : స్టార్ ఇంజనీరింగ్ వర్క్, గద్వాల. సెల్: 9440425303, 9515521271

AJJ:

శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం

పండిత్ ఎస్.ఆర్.జోషి గారు ఫోన్ ద్వారా మీ అనేక సమస్యలకు పరిష్కారం చెప్పగలరు. స్త్రీ పురుషులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కార మార్గం చెప్పబడును. సంప్ర॥ సెల్: 8978229034

AJO-211374

జ్యోతిష్యం చెప్పబడును

సమ్మక్క - సారక్క పూజారి కోయదొర లక్ష్మణరాజు పేస్ రీడింగ్ (ముఖము చూచి జ్యోతిష్యం) చెప్పబడును. సంప్రదించండి: సెల్: 63696 84174

Ajc-000



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేదీ: 21-02-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.7-10-107,1వ అంతస్తు,రాజీవ్ మార్గ్,గద్వాల్,గద్వాల్ జిల్లా-509125.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GADWLPJ2408020002	VADLA JAYASIMHA CHARY	GADWLPJ2408190004	M SHABEENA BEGUM
GIEJAPJ2408060010	MAHESWARAMMA	GIEJAPJ2408210012	R N RAJESH
GADWLPJ2408070003	KIRAN KUMAR	GIEJAPJ2405230005	SANKATI MONESH
GADWLPJ2408140006	NANDIGAMA SRUJAN KUMAR		

వేలం తేదీ: 21-02-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.15-32/5,2వ అంతస్తు,ప్రధాన రహదారి,R&B గెస్ట్ హౌస్‌దగ్గర,నాగర్ కర్నూల్,నాగర్ కర్నూల్ జిల్లా-509209.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GNKRLPJ2408070001	MANDLA RAMESH	KLAPRPJ2408130003	KESHAPAGA VENKATESH
GNKRLPJ2408200003	RAMUDU YEDURAPALLY		
GNKRLPJ2408300001	KISHAN MUDAVATH	KLAPRPJ2408260001	RAGHAVENDRA KADEM

వేలం తేదీ: 21-02-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.1-6-63/1/A,1వ అంతస్తు,హైదరాబాద్ రోడ్,నారాయణపేట,నారాయణపేట జిల్లా-509210.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NARAPIP2405200001	NAGESWAR REDDY ETUKALA	NARAPPJ2408080002	ANIL KUMAR GOUD
		NARAPPJ2408260004	SAI KIRAN

వేలం తేదీ: 21-02-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.5-26,1వ అంతస్తు,N.H-7 రోడ్,షాద్‌నగర్,రంగారెడ్డి జిల్లా-509216.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
SHADNPJ2408270004	KETHAVATH SRINU		

వేలం తేదీ: 21-02-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.34 147, 1st FLOOR ,High School Road,WANAPARTHY,WANAPARTHY DIS 509103

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WANAPPJ2405060003	PALOLLU KARTHIK	WANAPPJ2408280005	KURUMAIAH M
WANAPPJ2408080007	JAGADHEESWAR REDDY RACHAL	WANAPPJ2408280011	KURUMAIAH M
		KTKTAPJ2408160001	J K PRAVEEN KUMAR
WANAPPJ2408280006	KURUMAIAH MANUPATI	KTKTAPJ2408210001	J VIJAY BABU

వేలం తేదీ: 21-02-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.19-20,1రాజీవ్ కోట కాంప్లెక్స్,ప్రస్తీ రెసిడెన్సీ ప్రక్కన,మహబూబ్‌నగర్-509001.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MHBNRPJ2408050009	BASANAMONI RAJAMANI	MBBNRPJ2408020003	S DHANRAJ
MHBNRPJ2408060010	RAMESH	MBBNRPJ2408030007	S DHANRAJ
MHBNRPJ2408270011	D GOPAL	MBBNRPJ2408190001	NAGARAJU V
JADRLPJ2408300008	PADMA SHIVARAJU	MBBNRPJ2408260003	MK BABY SUREKHA

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ సి.హెచ్.కొండల్ రెడ్డి ని సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.02.2025 నం/- అధీకృత అధికారి

స్థలం: మహబూబ్‌నగర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఏమార్చి.. ఏటీఎం కార్డు మార్చి..

● నగదు స్వాహా చేస్తున్న నిందితుడి అరెస్ట్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శివశంకర్

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): అమాయకులను ఏమార్చి, వారి ఏటీఎం కార్డును మార్చేసి డబ్బు కాజేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరుపతి జిల్లా, చిన్నగట్లికల్లు మండలం, రంగన్నగారి గడ్డకు చెందిన రియాజ్ వ్యాపారంలో నష్టపోయాడు. డబ్బు సంపాదన కోసం అక్రమాల బాట పట్టాడు. ఏటీఎం కేంద్రాల వద్ద కాపు కాసేవాడు. డబ్బు డ్రా చేయడానికి రాని వారికి సాయం చేస్తున్నట్లుగా నటించి, వారి కార్డును మార్చేసి, మరో కార్డు ఇచ్చేవాడు. అదే సమయంలో వారి పిన్ నెంబర్‌ను తెలుసుకొని, డబ్బు స్వాహా చేయడం మొదలు పెట్టాడు. గతంలో అతడు నెల్లూరు జిల్లా, వెంకటగిరి, కడప, జమ్మలమడుగు, తూర్పుగోదావరి జిల్లా నూజివీడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇదే రకమైన మోసాలకు పాల్పడి గతంలో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చాడు. అలాగే కర్ణాటక రాష్ట్రంలోని కొప్పళ్, జోగుళాంబ గద్వాల జిల్లాలోని అయిజ పట్టణాల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడ్డాడు. గత ఏడాది డిసెంబరు 26న నారాయణపేట సివిల్‌లైన్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వచ్చిన సింగారం గ్రామానికి చెందిన పింజర్ ఖతల్ అనే వ్యక్తి ఏటీఎంను మార్చేశాడు. అతడి ఖాతాలో నుంచి రూ.1.95 లక్షలు డ్రా చేసుకున్నాడు. తాజాగా సోమవారం నారాయణపేటలోని ఏటీఎం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, నేరాలు ఒప్పుకున్నాడు. దీంతో అతడిని అరెస్ట్ చేసి, రెండు ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నేరాన్ని ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన ఎస్ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు లింగమూర్తి రాములు, అంజనేయులు, సురేశ్, యాదయ్య, రాజు, మల్లేశ్, ఐటీ కోర్ శ్రీనివాస్‌లను అభినందించారు.

ఏడాదిగా కొడంగల్‌లో యుద్ధం

(5వ పేజీ తరువాయి)

అంటూ వచ్చిన ప్రజలనుంచి చెప్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, మహమూద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీలు మాలోతు కవిత, బాల్కసుమన్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.



సభలో నృత్యం చేస్తున్న మహిళలు

ఇక్కడి ప్రజల బాధలు రేవంత్‌రెడ్డికి తెలియవు: సత్యవతి రాథోడ్



కొడంగల్‌లో పుట్టని రేవంత్‌రెడ్డికి ఇక్కడి ప్రజల బాధలు ఏం తెలుసని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గిరిజనుల భూములు లాక్కొని, ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. తొమ్మిది నెలల గర్భిణీ అని కూడా చూడకుండా.. ఇంటి నుంచి ఆమె భర్తను ఈడ్చుకొని పోతుంటే జ్యోతి పడ్డ బాధ వర్ణణాతీతమన్నారు. మా గిరిజన బిడ్డ ఢిల్లీ దాక వచ్చి పోరాడిందన్నారు. లగచర్ల రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రైతుకు ధైర్యమిచ్చిన కేసీఆర్: నిరంజన్‌రెడ్డి



రైతులకు ధైర్యమిచ్చి, వారి చెమటకు, కష్టానికి, పంటకు, భూములకు విలువ తెచ్చిందని కేసీఆర్ అని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డికి రైతుల కష్టాలు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. తొండలు గుడ్లు పెట్టేభూములు కొడంగల్‌లో ఎక్కడివయ్యా.. రేవంత్‌రెడ్డి అని ప్రశ్నించారు. కంది పప్పును ప్రపంచానికి అందించే గడ్డ ఈ ప్రాంతమన్నారు. తాండూర్ కంది పప్పుకు మార్కెట్లో మంచి విలువ ఉందని, ఆ పప్పు పండించేది తాండూర్, కొడంగల్, నారాయణపేట బిడ్డలన్నారు. ఈ రోజు ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవమని, ఈ రోజున పప్పు దినుసులు పండించే రైతులకు మద్దతుగా రైతు చేపట్టడం గర్వంగా ఉందన్నారు. మార్పు మార్పు అని అన్న రేవంత్‌రెడ్డి ఏమ మారిందో చెప్పాలన్నారు. రైతులు రోడ్డున పడ్డారని, రైతుబంధులేదని, ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు.

రేవంత్‌ను దించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు: పట్నం నరేందర్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎప్పు డు గద్దెదింపుదామని ప్రజలు ఎదురుచూస్తున్నారని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. రైతులకు బేడీలు వేసి, జైలుకు పంపిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. జైల్లో పెట్టిన రైతులకు కేటీఆర్, బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. కొడంగల్‌ను దత్తత తీసుకొని గతంలో కేటీఆర్ రూ.ఐదు వేల కోట్ల నిధులు ఇచ్చారన్నారు. జనవరి 26న రాజ్యాంగం అమలైన రోజు కోస్గి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. ఆ రోజు రాత్రి 12 గంటలు దాటిన తరువాత టకి టకిమని రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు పడతాయని చెప్పగా, నేటికీ ఏ రైతు ఖాతాల్లో డబ్బులు పడలేదన్నారు. నేటికి రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టడానికి డ్రామా చేస్తున్నారని, వారి మాయమాటలు నమ్మొద్దని చెప్పారు.

దామరిగిద్ద రైతులకు అండగా ఉందాం: రాజేందర్‌రెడ్డి

లగచర్ల రైతుల మాదిరిగానే దామరిగిద్ద మండలంలో తండావాసుల 100 ఎకరాల భూమిని ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రభుత్వం పంప్ హౌస్, సబ్‌స్టేషన్ కడతామని గుంజుకుంటుందని, వారికి మనం అండగా ఉందామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై వేంకటేశ్వరుడి ఊరేగింపు



గరుడ వాహనంపై ఊరేగుతున్న వేంకటేశ్వరుడు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో వెలసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం గరుడ సేవ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఆలయ పూజారి శేషాచార్యులు శేఖర్‌శర్మలు గరుడ పక్షిపై శ్రీవేంకటేశ్వరస్వామి అలంకరించి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. వెన్నచెర్ల, నక్కలపల్లి, మరికల్, పెద్దకొత్తపల్లి, సాతాపూర్ తదితర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని తమ తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు సత్యం, పి.చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, ప్రతాప్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వానొస్తే నీటిపాలు

● బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో సరిపోను షెడ్లు లేక రైతుల ఇబ్బందులు

● ఐదేళ్లలో మార్కెట్‌కు రూ.22 కోట్ల ఆదాయం

● కోట్లలో ఆదాయం ఉన్నా కరువైన సౌకర్యాలు



మార్కెట్‌లో షెడ్లు సరిపోక ఆరుబయట పోసిన వేరుశనగ కుప్పలు

జడ్చర్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌లలో మొదటి ఐదు స్థానాల్లో ఒకటిగా ఉన్న బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో సరిపోను షెడ్లు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ లక్షలాది క్వింటాళ్ల ధాన్యం క్రయ, విక్రయాలు సాగుతుండగా, ఏటా రూ.కోట్లలో ఆదాయం వస్తోంది. కానీ సరైన షెడ్‌లు లేక వర్షాలు కురిస్తే ధాన్యం నీటిపాలవుతోంది. రైతులు తెచ్చిన ధాన్యం కుప్పలుగా పోసుకునేందుకు అప్పటి మార్కెట్ చైర్మన్ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు భారీ షెడ్‌లను నిర్మించారు. అంతకు ముందు ఆరు షెడ్‌లను చైర్మన్ బంకట్‌లాల్ ఆధ్వర్యంలో నిర్మించారు. అయినా షెడ్లు సరిపోకపోవడంతో ధాన్యాన్ని రైతులు ఆరుబయటే కుప్పలుగా పోస్తున్నారు.

వర్షం పడితే నీటిపాలు

షెడ్లు సరిపోక ఆరుబయట కుప్పలుగా పోస్తున్న ధాన్యం వర్షం పడితే నీటిపాలవుతోంది. వానాకాలంలో చాలాసార్లు తడిసిన ధాన్యాన్ని ట్రేడర్స్ కొనుగోలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఆరుబయట పోసిన ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపోను టార్పాలిన్ కవర్లను కూడా ఇవ్వడం లేదు. దాంతో ధాన్యం నీటిలో కొట్టుకుపోతోంది. అవసరాల మేరకు నూతన షెడ్లను నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

నూతనంగా షెడ్‌ల నిర్మాణం చేపట్టాల్సిన అవశ్యకత

మార్కెట్ కార్యాలయం ప్రక్కన గాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో ఒక షెడ్, కార్యాలయం వెనకభాగం నుంచి మార్కెట్ గేటు వరకు మరో షెడ్‌ను, కార్యాలయం దిగువన, కింది భాగంలో ప్రస్తుతం ఉన్న చిన్నపాటి షెడ్‌ల స్థానంలో షెడ్‌ల నిర్మిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుత పాలకవర్గం సభ్యులు ఈ షెడ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలను పంపినట్లు తెలిసింది.

2023-24 వార్షిక సంవత్సరంలో అత్యధిక ఆదాయం

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు గడిచిన ఐదేళ్లలో రూ.22 కోట్లా నాలుగు లక్షలా 83 వేల ఆదాయం వచ్చింది. 2023-24 వార్షిక సంవత్సరంలో మార్కెట్ చరిత్రలోనే అత్యధికంగా రూ.ఏడు కోట్లా 68 లక్షలా 83 వేల ఆదాయం పొందింది. 2020-21లో కరోనా సమయంలో మాత్రమే అత్యల్పంగా రూ.కోటీ 72 లక్షల అత్యల్ప ఆదాయం వచ్చింది. 2021-22 వార్షిక సంవత్సరం నుంచి ఈ ఏడాది వరకు ఏటా రూ.నాలుగు కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. ప్రస్తుత 2024-25 వార్షిక సంవత్సరంలో రెండు నెలలు మిగిలి ఉండగానే జనవరి నెల వరకు రూ.నాలుగు కోట్లా ఏడు లక్షలా 19 వేల ఆదాయం లభించింది.

కులాంతర వివాహ జంటకు ప్రోత్సాహకం రూ.2.50 లక్షలు

దంపతులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందించిన కలెక్టర్ బీఎం సంతోష్



ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందిస్తున్న కలెక్టర్

గద్వాల న్యూటౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు కలెక్టర్ బీఎం సంతోష్ రూ.2.50 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల పట్టణానికి చెందిన లక్ష్మి, సూర్యప్రకాష్ 2022లో కులాంతర వివాహం చేసుకున్నారు. వీరు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకానికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ. 2.50 లక్షల ప్రోత్సాహకాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను ఆ దంపతులకు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సరోజ, సంబంధిత అధికారులు ఉన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులకు ఆదివాసీలు హాజరు కావాలి

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో ఈ నెల 12,13,14వ తేదీల్లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆదివాసి గిరిజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గోపినాయక్ ఒక ప్రకటనలో కోరారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆదివాసీలకు రాజకీయ శిక్షణ తరగతులను మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సోమశిల గ్రామంలో కృష్ణానది తీరాన ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు. శిక్షణ తరగతులకు ఆదివాసి బిడ్డలు, చెంచు, లంబాడా గిరిజనులు పాల్గొనాలని వారు కోరారు.

ఘనంగా కోట మైసమ్మ బోనాలు

- నేటి నుంచి ప్రారంభం కానున్న ఈదమ్మ జాతర



కొల్లాపూర్‌లో కోట మైసమ్మకు బోనాలతో వెళ్తున్న మహిళలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ పట్టణంలోని వాడవాడల నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో కోట మైసమ్మకు ఊర బోనాలు సమర్పించారు. కొల్లాపూర్ పట్టణంలోని అన్ని కాలనీల నుంచి మహిళలు కుటుంబ సభ్యులందరూ కలిసి భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని పట్టణంలో ఊరేగింపుగా వరిదెల కొల్లాపూర్ శివారులో ఉన్న కోట మైసమ్మ ఆలయం వద్దకు చేరుకుని అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. నేటి నుంచి కొల్లాపూర్‌లో ఈదమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. తొలి వారం ఈదమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా మహిళలు కోట మైసమ్మకు బోనాలు సమర్పించారు. వచ్చే మంగళవారం ఈదమ్మ షిడే నిర్వహించనున్నారు.

వైభవంగా ఆలయ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం

- లక్ష్మీ చెన్నకేశవ స్వామి మహోత్సవానికి భారీగా హాజరైన గ్రామస్థులు



వడ్డెమాన్‌లో లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వేద పండితులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని నంది వడ్డెమాన్ గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ పునఃనిర్మాణం మహోత్సవాలను ఐదు రోజులుగా చేపడుతున్నారు. అందులో భాగంగా సోమవారం చివరి రోజు మహాకుంభ ప్రోక్షణ ప్రాణప్రతిష్ఠా మహోత్సవాన్ని త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామనుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో వైభంగా నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నందకిశోర్‌రెడ్డి తెలిపారు. తెల్లవారు జామున ద్వారాతోరణ ధ్వజకుంభారాధన, అర్చన వంటి ప్రత్యేక పూజలు వేదపండితులు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. గ్రామస్థులచే హోమం, మహానివేదన, శాంతి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు, గ్రామస్థులకు పురోహితులు తీర్థప్రసాద వినియోగం, ఆశీర్వచనం అందజేశారు.

అదేవిధంగా ఆలయంలో ప్రాణప్రతిష్ఠ చేసిన స్వామి మూలవిరాట్‌కు వేలాదిగా తరలివచ్చిన గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. విదేశాల్లో స్థిరపడిన గ్రామస్థులు చాలా మంది ఆలయ సంప్రోక్షణ ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆలయ నిర్మాణానికి, అన్నదాన వితరణకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన వితరణ చేపట్టారు. ప్రత్యేక పూజలను పర్యవేక్షించిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణామాచారి, కడారి వెంకటయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, కురుమయ్య, అవులు రాములు, భూపతి సాగర్, గ్రామస్థులు తిప్పిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనితారెడ్డి దంపతులు, రాజేష్‌శెట్టి దంపతులు, చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు, వేమ యాదయ్య తదితరులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



దేవునితిర్మలాపూర్ గ్రామంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల్లో రాణించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కబడ్డీ పోటీలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్‌లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీపీలు సూర్యప్రతాప్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, మైసమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ సర్పంచ్‌లు వి.సత్యం, పి.చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు దండు నరసింహ, ప్రతాప్‌రెడ్డి, రవికుమార్, నాయకులు గోపాల్‌రావు, చంద్రయ్య, మెరుగురాజు, రాకేష్, ఆర్గనైజర్లు గుమ్మకొండ రమేష్, బాలింగాచారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వీరభద్రుడి ఊరేగింపు

- భారీగా హాజరైన శివభక్తులు



వీరభద్రుడి ఊరేగింపులో శివభక్తులు

కందనూలు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో వీరభద్రస్వామి ఊరేగింపు, నందికోళ్ల సేవను సోమవారం శివదీక్ష గురుస్వామి పలుస విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ శివాలయంలో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా ప్రధాన వీధుల వెంట వెళ్లి ఆర్డీవో ఆఫీస్, బస్టాండ్, శ్రీపురం చౌరస్తా, నాగనూల్ చౌరస్తా, కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది. శివదీక్ష స్వాములు శూలాలు గుచ్చుకుని విన్యాసాలు చేశారు. శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే వీరభద్రుడి సేవ ఊరేగింపు కార్యక్రమానికి శివదీక్ష స్వాములతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాండురంగయ్య గుప్తా, కోటేశ్వర్, రాజారత్నం, ప్రభు, సాయి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివగురుస్వాములు, శివదీక్ష స్వాములు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వెలసిన గంగమ్మ తల్లి దేవాలయం దగ్గర సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. మొదటగా గణపతి పూజ, అభిషేకం, నవగ్రహ పూజ, అనంతరం ఉదయం 11.30 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



విఘ్నేశ్వర్‌రెడ్డి(ఫైల్)

కొత్తకోట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన విఘ్నేశ్వర్‌రెడ్డి భార్యతో కలిసి సోమవారం కొత్తకోట పట్టణంలో అంబాభవాని ఆలయంలో జరిగిన శిఖర కలశ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమానికి వచ్చారు. ఆలయంలో రద్దీ ఉండటంతో భార్యాభర్తలు విడివిడిగా దర్శనం చేసుకున్నారు. భార్య రావడం ఆలస్యం అవుతోందని ద్విచక్రవాహనం తీసుకొని కొత్తకోటలో ఉన్న బంధువుల ఇంటికి బయలుదేరాడు. ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో విఘ్నేశ్వర్‌రెడ్డి (50) అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ ఆనంద్ తెలిపారు. విఘ్నేశ్వర్‌రెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

యాదగిరి మృతిపై దర్యాప్తు



యాదగిరి (ఫైల్)

బిజినేపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం దస్త్రాలు దగ్ధమైన ఘటనలో ఓ వ్యక్తి పూర్తిగా కాలిపోయిన విషయం తెలిసిందే. కాలిపోయిన మృతదేహం బిజినేపల్లి గ్రామానికి చెందిన యాదగిరి (50)గా ఆయన కుమారుడు నరేష్ సోమవారం గుర్తించాడు. ఎస్ఐ కె.శ్రీనివాస్, మృతుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ పరిసరాల్లో చిత్తు కాగితాలు ఏరుకుంటూ అక్కడే నిద్రించేవారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం పాత ఎంపీడీవో కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగి నెట్‌వర్క్ రూంలో భద్రపర్చిన ఎన్నికల పాత దస్త్రాలు, సామాగ్రి అగ్నికి అహుతి అయ్యాయి. వాటిని తొలగిస్తున్న అగ్నిమాపక సిబ్బందికి పూర్తిగా కాలిపోయిన శవం ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ఘటన స్థలంలోని శవాన్ని బయటకు తీసుకొచ్చి పంచానామ చేసి నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి భద్రపర్చారు. తన తండ్రి కనిపించడం లేదని నరేష్ పోలీసులను ఆశ్రయించాడు. మార్చురీలో భద్రపర్చిన శవాన్ని చూపించగా అంగవైకల్యంతో వంకర తిరిగి చిన్నగా ఉన్న పాదాన్ని, చిన్నగా ఉన్న తలను చూసి తన తండ్రేనని నరేష్ విలపించాడు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రమాదమా..? హత్యా అనే కోణంలో దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాగదేవత పునఃప్రతిష్ఠ మహోత్సవాలు

కోడేరు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కోడేరు మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో సోమవారం సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విద్యా గణపతి, రామలింగేశ్వరస్వామి నాగదేవత, పునఃప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు యంత్రస్థాపన, ప్రాణప్రతిష్ఠ, విద్యా గణపతి రామలింగేశ్వరస్వామి, నాగదేవతల పునఃప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శరత్‌చంద్ర, పవన్, శ్రావణ్, సంతోష్, భాస్కర్‌శర్మ, వేద పండితుల మంత్రోచ్ఛారణ చేస్తూ విగ్రహాలను ప్రతిష్ఠించారు.



ఖిల్లాఘణపురం కోటలో ఎత్తయిన గుట్టపై నిర్మించిన బురుజు

శిథిలం అవుతున్న అలనాటి వైభవం

» కాకతీయుల కళా నైపుణ్యానికి దర్పణం » రాచరిక పాలనకు కొండంత నిదర్శనం » రెండు గుట్టలను కలుపుతూ కోట నిర్మాణం
» కనువిందు చేసే ప్రకృతి అందాలకు నిలయం » వనపర్తి జిల్లాలోని 'ఖిల్లా' ఘణపురం

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : అలనాటి రాచరికానికి నిదర్శనంగా, పరిపాలనా వైభవానికి ప్రతీకగా నిలిచిన ఖిల్లాఘణపురం కోట క్రమంగా శిథిలావస్థకు చేరుతోంది. 13వ శతాబ్దంలో కాకతీయుల పరిపాలనా కాలంలో ఎత్తయిన రెండు గుట్టలను కలుపుతూ ఈ కోటను నిర్మించారు. కాకతీయుల కళావైభవానికి దర్పణంగా నిలిచిన ఈ కోట చుట్టూ పరుచుకున్న ఆకు పచ్చని అందాలు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. కోటలోనున్న వీరాంజనేయ స్వామి దేవాలయం, నిర్మాణాలు, శిల్ప సంపద, చెరువులు అలనాటి వైభవానికి సజీవ ప్రతీకగా నిలిచాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి 24 కిలోమీటర్లు, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి 28 కిలోమీటర్ల దూరంలో ఖిల్లాఘణపురం గ్రామ శివారులో ఈ కోట ఉంది. బలమైన కోట గోడలు, ఆకర్షణీయమైన, ద్వారాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి.



శిథిలావస్థలో ఖిల్లా కోట ముఖద్వారం

ఆకట్టుకునే అలనాటి నిర్మాణాలు

కోట ముందు భాగంలోని ఆలయంలో కొలువు దీరిన వీరాంజనేయ స్వామి కాకతీయ పాలకులతో పూజలందుకున్నట్లు స్థానికులు చెప్తుంటారు. కోటలో భాగంగా ఎత్తయిన ప్రాంతంలో నిర్మించిన బురుజు పైన యుద్ధ సమయాల్లో శత్రువులపై దాడి చేసేందుకు ఉపయోగించిన ఫిరంగి నేటికీ చెక్కు చెదరలేదు. కోటలో కళా నైపుణ్యం ఉట్టిపడే మూడు ప్రవేశ ద్వారాలు, సైనికుల స్థావరాలు, కోట లోపల రాతి సింహాసనం, మంత్రులు, సేవకుల నివాసాలు, సభా మందిరం తదితర నిర్మాణాలున్నాయి. మంత్రసాని మేడ గోడలు శిథిలావస్థకు చేరింది. అలాగే ఏడాది పొడవునా నీరు ఉండే దుర్గం చెరువులు, నేతి గుండం, పాల గుండం, చీకటి చెలిమె అప్పట్లో ప్రజల దాహార్తిని తీర్చాయి. పెద్ద బండరాళ్ల మధ్యలో ఉండే దొంగల బాట, ఎత్తయిన బండరాళ్ల యువతీ, యువకులకు ట్రెక్కింగ్ చేయడానికి అనువైన ప్రాంతాలున్నాయి. అప్పటి మట్టి గోడల ఇళ్లు, కట్టడాలు, చుట్టూ ప్రకృతి అందాలు కనుల విందు చేస్తాయి.

సామంత రాజుల పాలనలో..

ఖిల్లాఘణపురం ప్రాంతాన్ని కాకతీయ సామ్రాజ్యానికి, సామంత రాజులైన రేచర్ల పద్మ నాయక, మల్యాల, గోన వంశస్థులు పరిపాలించారు. రుద్రమదేవి పాలనా కాలంలో స్థానిక రాజు మల్యాల గుండా దండాధీశుడు (మల్యాల గుండన్న) కోటతో పాటు గణపసముద్రం చెరువు, సరస్సులను గోన గన్నారెడ్డి సహాయంతో నిర్మించారు. గణపసముద్రం చెరువు ఇప్పటికీ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. చేపలు పెంచడం వల్ల మత్స్యకారులకు జీవనోపాధి కలుగుతోంది. మల్యాల గుండ దండాధీశుడు గోన బుద్దారెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నట్లు ప్రచారంలో ఉంది. కాకతీయ రుద్రమదేవి పాలన అనంతరం ప్రతాపరుద్రుడు గణపురం రాజైన గణపరెడ్డి కుమారుడు గోన గన్నారెడ్డిని భూత్‌పూర్ యుద్ధంలో ఓడించాడు. అతడి కుమార్తెను కోటలోనే వివాహ మాడినట్లు వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి శిలాశాసనంలో పేర్కొనబడింది. మొగల్ సామ్రాజ్య చక్రవర్తి అయిన ఔరంగజేబు కోటలోకి ప్రవేశించి, ఆలయాలను ధ్వంసం చేసినట్లు ప్రచారంలో ఉంది.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

కోటలో గుప్త నిధుల కోసం దుండగులు తవ్వకాలు జరుపుతుండటంతో కోట బీటలు వారుతోంది. కట్టడాలు ధ్వంసం అవుతున్నాయి. కోటను దర్శించడానికి సరైన రోడ్డు మార్గం లేదు. కోట పైకి ఉన్న మెట్ల దారి ధ్వంసం కావడంతో పర్యాటకులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇటీవల నిర్వహించిన వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వరకు మట్టి రోడ్డు నిర్మించడంతో రాకపోకలకు అనువుగా మారింది. ఎనిమిది సంవత్సరాల క్రితం వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి ఆధ్వర్యంలో అధికారులు ఖిల్లాలో పర్యటించారు. గత ఎన్నికల సమయంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖిల్లాగట్టును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీలు ఇచ్చినా, నేటికీ కార్యరూపం దాల్చకపోవడంపై అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

ప్రకృతి అందాలు ఖిల్లా గట్టు సొంతం



కాకతీయుల హయాంలో నిర్మించిన కట్టడాలు, ప్రకృతి అందాలు ఖిల్లా గట్టు సొంతం. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధి చేయాలి. సెలవు రోజుల్లో విద్యార్థులు, యువతీ యువకులు కోట అందాలను వీక్షించి, ట్రెక్కింగ్ చేసేందుకు వస్తున్నారు. శిథిలం అవుతున్న కట్టడాలను సంరక్షించి, అలనాటి వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉంది. గుట్ట పైకి పక్కా రోడ్డు, వరద నీరు పోవడానికి కాల్వ సౌకర్యం కల్పించాలి.

- పట్టాభిరాములు,
వీరాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త

పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి



కాకతీయుల కాలం నాటి చారిత్రాత్మక కట్టడాలను, చరిత్రను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ప్రకృతి సౌందర్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం. కాకతీయులు తవ్వించిన గణప సముద్రం చెరువును రిజర్వాయర్‌గా మార్చే పనులు కొనసాగుతున్నాయి.

- క్యామ వెంకటయ్య, మాజీ ఎంపీపీ



కోట బురుజుపై నేటికీ చెక్కుచెదరని కాకతీయుల కాలం నాటి ఫిరంగి

స్పోర్ట్స్ బాక్స్

కబడ్డీ క్యాంపునకు జిల్లా క్రీడాకారులు



టి.వెంకటేశ్



సద్దాం

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి కబడ్డీ క్యాంపునకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టి.వెంకటేష్, సద్దాం ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ గద్వాల జిల్లా అధ్యక్షురాలు డీకే స్నిగ్ధారెడ్డి, కార్యదర్శి నరసింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు అదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వీరిద్దరూ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి క్యాంపునకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ నెల 11 నుంచి 18 వ తేదీ వరకు బాచుపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ రావు అకాడమీలో నిర్వహించనున్న క్యాంపునకు వీరు హాజరు కానున్నారని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24 వరకు ఒరిస్సా రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను బీజేపీ నాయకుడు బండల వెంకట్రాములు, మిర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు టి.రవి, చందు, నగేష్, కరెంటు నరసింహ, జగదీశ్, ఫిజికల్ డైరెక్టర్ జిమ్ పాషా, రాజేందర్, పీఈటీలు రజనీకాంత్, వెంకటన్న, సురేశ్ అభినందించారు.

రేపు అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం ఉత్తనూరు గ్రామంలోని స్టేడియంలో ఈ నెల 12న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీసన్న, ప్రధాన కార్యదర్శి సతీశ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, 16, 18, 20 విభాగాల్లో నిర్వహించనున్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న 11వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ యూత్ అండ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా బాల, బాలికల జట్ల ఎంపికలు ఈ నెల 12న నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాంతికుమార్, కురుమూర్తిగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు వికారాబాద్ జిల్లాలో ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. 2009, ఏప్రిల్ 1 లోపు జన్మించిన వారు పోటీలకు అర్హులని తెలిపారు. పాల్గొనదలచిన క్రీడాకారులు ఉదయం 9.30 గంటలకు జిల్లా స్టేడియానికి చేరుకోవాలని సూచించారు.

కరాటే పోటీల్లో పాలమూరు విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో సినీ నటుడు సుమన్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కింగ్‌షోటోకాన్ డూ ఇండియా విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ చాటారు. విశాఖ పట్టణంలో సోమవారం నిర్వహించిన ఈ పోటీల్లో మహ్మద్ హాజీఫ్ షరీఫ్, ఆయేషా బేగం, సాబేర్‌పాషా, సూఫియన్, అమాన్‌అలీ, హఫిసా బేగం, నిఖిల్, సాయి ప్రణీత్ వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు కింగ్‌షోటోకాన్ ఫౌండర్ జహంగీర్‌పాషా ఖాద్రీ తెలిపారు. విజేతలైన విద్యార్థులు సినీనటుడు సుమన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. వారిని కింగ్ షోటోకాన్ ప్రతినిధులు లక్ష్మణ్, చెన్నవీరయ్య, తిరుపతయ్య, మహేందర్‌నాయక్ అభినందించారు.

క్రైం కార్నర్

కులం పేరుతో వేధిస్తున్న ఉపాధ్యాయులు

» కేజీబీవీ విద్యార్థినుల ఆవేదన

రాజాపూర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, రాజాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులను ఉపాధ్యాయులు వేధిస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని తొమ్మిది తరగతి విద్యార్థిని ఒకరు తల్లిదండ్రులకు, విద్యార్థి సంఘాల నాయకులు తెలపడంతో సోమవారం వారు పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాల ఎస్‌వోను, ఉపాధ్యాయులను నిలదీశారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థినులు మాట్లాడుతూ కులబేధాలు చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎస్‌వో పావనిని వివరణ కోరగా, తాము ఎవరినీ వేధించలేదని తెలిపారు. చదువు విషయంలో మాత్రమే మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థినులను మానసిక వేదనకు గురి చేయొద్దని కోరారు.

13 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

గద్వాల క్రైం, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా రేషన్ బియ్యాన్ని రాయిచూర్‌కు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు గద్వాల పట్టణ ఎస్‌ఐ కళ్యాణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీడీ కాలనీకి చెందిన డక్కలి మారెన్న అనే వ్యక్తి బొలేరా వాహనంలో 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని లోడ్ చేసుకొని సోమవారం తెల్లవారుజామున రాయిచూరుకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, వాహనాన్ని సీజ్ చేశారు. నిందితుడు డక్కలి మారెన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కారు బోల్తా, ఒకరికి గాయాలు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : కారు బోల్తా పడి ఒకరు గాయపడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట పట్టణానికి చెందిన వస్త్రవ్యాపారి నాయని శ్రీనివాసులు శనివారం కారులో కల్వకుర్తికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఉప్పునుంతల మండలంలోని పిరట్వానిపల్లి స్టేజీ సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా పడటంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అతడిని 108 అంబులెన్స్‌లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వెల్దండలోని యెన్నం ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఊర్కొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. నాగర్‌కర్నూల్ జిల్లా, ఊర్కొండ మండలం, గుడిగానిపల్లిలో సోమవారం ఈ సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన మేకల శేఖర్ ఆస్తుల విషయంలో రెండు రోజులుగా గొడవ పడుతున్నాడు. సోమవారం కూడా గొడవ జరగడంతో అతడు పొలానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి ఐదు రోజుల జైలు

తాడూరు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి న్యాయాధికారి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరులో సోమవారం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పులిజాల గ్రామానికి చెందిన సురేశ్ అనే వ్యక్తి పట్టుబడటంతో నాగర్‌కర్నూల్ కోర్టులో హాజరుపరిచారు. అతడికి ఐదు రోజుల జైలు శిక్షతో పాటు, రూ. 2500 జరిమానా విధిస్తూ న్యాయాధికారి పుట్టపాగ మౌనిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

» ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు
» వెంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యే దంపతులు

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, ఖిల్లాఘణపురం మండలంలోని గట్టుకాడిపల్లిలో వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకు ముందు కల్పవృక్ష వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. అనంతరం దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కల్యాణ మండపానికి తీసుకువెళ్లారు. పట్టువస్త్రాలు, ఆభరణాలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. మాంగళ్యధారణ అనంతరం పూలదండల మార్పిడి సమయంలో వేద పండితుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత పురోహితులు స్వామి, అమ్మవార్లకు తలంబ్రాలు పోసి, భక్తులతో కలిసి పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు పట్టువస్త్రాలతో సత్కరించి, ఆశీర్వదించారు. ఆ తర్వాత హన్మంతు సేవ నిర్వహించారు.

తేనెటీగల పెంపకంతో అదనపు ఆదాయం

» మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య



తేనెటీగల పెంపకంపై శిక్షణకు హాజరైన రైతులు

పెద్దమందడి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : తేనెటీగల పెంపకంతో అదనపు ఆదాయం లభిస్తుందని వనపర్తి జిల్లాలోని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. తేనెటీగల పెంపకంపై కళాశాలలో సోమవారం ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో లభించే తేనె అత్యంత శ్రేష్ఠమైనదని, పోషక విలువలతో పాటు ఔషధ గుణాలు ఉండడం వల్ల ఎగుమతికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయానికి, పర్యావరణానికి, సమాజానికి ఎక్కువగా ఉపయోగపడే ఏకైక పరిశ్రమగా తేనెటీగల పెంపకం పేరు పొందిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సాధించబోయే తీపి విప్లవానికి తేనెటీగల పెంపకం ప్రధాన భూమిక పోసిస్తుందని తెలిపారు. బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు తేనెటీగల పెంపకానికి ఆర్థిక సహాయం అందిస్తున్నాయని తెలిపారు. ప్రధాన శిక్షకుడు డాక్టర్ సహరాజ్ మాట్లాడుతూ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో తేనెటీగల జాతులు, శాస్త్రీయ పద్ధతిలో పెంపకం, తేనెపట్టు నిర్వహణ, ఉత్పత్తులు, మార్కెటింగ్ మెళకువలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 30 మంది రైతులు హాజరయ్యారు.

చట్టం ముందు అందరూ సమానమే

» న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రజిని

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : చట్టం ముందు అందరూ సమానమేనని, కుల మత ధన పేద వివక్ష లేకుండా చట్టం అందరికీ సమాన న్యాయం చేస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి రజిని అన్నారు. వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని చేయూత ఆశ్రమంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చదువుకునే హక్కు, నివసించే హక్కు, బాల్య వివాహాల చట్టం తదితర అంశాలపై చిన్నారులకు వివరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పానెల్ అడ్వకేట్, పారా లీగల్ వాలంటీర్ల పేర్లు, ఫోన్ నెంబర్లు ఉన్న చార్టును ఆశ్రమంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చీఫ్ ఎల్ఏడీసీఎస్ ఉత్తరయ్య, ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



ఆశ్రమంలోని చిన్నారులతో న్యాయాధికారి రజిని

ఏపీ నుంచి వచ్చే కోళ్లు వెనక్కి..

» 'ఏవీఎస్ ఇన్‌ఫ్లూయెంజా' నివారణకు ప్రభుత్వం చర్యలు
» రాష్ట్ర సరిహద్దులో వాహనాల తనిఖీలు

అలంపూర్ చౌరస్తా, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : కోళ్లు, బాతులకు వచ్చే ఏవీఎస్ ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి నివారణకు జిల్లా వెటర్నరీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి బ్రాయిలర్ కోళ్లు, బాతుల లోడుతో రాష్ట్రంలోకి వస్తున్న వాహనాలను తిప్పి పంపిస్తున్నారు. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలించే వారు కోళ్లకు ఎలాంటి వ్యాధులు లేవని సంబంధిత అధికారులతో ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని వెటర్నరీ డాక్టర్ శిరీష తెలిపారు. వ్యాధులు లేని కోళ్లను, మాంసాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని కోళ్ల ఫారాల యజమానులకు సూచించారు. వాహనాల తనిఖీల్లో కానిస్టేబుల్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

37 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : జోగులాంబ గద్వాల జోన్ పరిధిలో పనిచేస్తున్న 37 మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన వారిలో మహబూబ్‌నగర్ జిల్లాలో 22 మంది, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఐదుగురు, వనపర్తి జిల్లాలో ఆరుగురు, గద్వాల జిల్లాలో ముగ్గురు, నారాయణపేట జిల్లాలో ఒకరు ఉన్నారు. వీరిని ఉమ్మడి జిల్లాలో హెడ్‌కానిస్టేబుల్ పోస్టు ఖాళీగా ఉన్న చోటుకు బదిలీ చేశారు. మొత్తం 37 మందిలో నాగర్‌కర్నూల్‌కు 13 మంది, వనపర్తికి ఆరుగురు, గద్వాలకు ఆరుగురు, నారాయణపేటకు తొమ్మిది మంది, మహబూబ్‌నగర్ జిల్లాకు ఒకరిని నియమించారు.

నేడు సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆదేశం మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం డీఐవో సత్యనారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్‌లో హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే ఇంటర్‌నెట్, ఆన్‌లైన్ మోసాలపై ఎంవీఎస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తాగునీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు

● గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రావు



ధన్వాడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వేసవిలో మండల కేంద్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ధన్వాడలో తాగునీటి పరిస్థితి ఎలా ఉంది?

అన్ని వార్డుల్లో మంచినీళ్లు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతం నీటి సమస్య లేదు.

తాగునీటి సరఫరాకు ఎన్ని మోటార్లు పని చేస్తున్నాయి?

ధన్వాడలో మొత్తం 12 మోటార్లు పని చేస్తున్నాయి. ఇందులో ఐదు సింగిల్ ఫేస్, ఏడు త్రీఫేస్ మోటార్లు ఉన్నాయి.

గ్రామంలో చెత్త సేకరణ ఎలా ఉంది?

అన్ని వార్డుల్లో చెత్త సేకరణ చేస్తున్నాం. ప్రస్తుతం చెత్త సేకరణకు ట్రాక్టర్‌తో పాటు చిన్న గూడ్స్ ఆటోను ఏర్పాటు చేశాం.

ఇంటి పన్ను వసూళ్లు పూర్తి అయ్యాయా?

ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేశాం. స్థానికంగా లేని వాళ్ల ఇళ్లకు సంబంధించిన వారి పన్నులు మాత్రమే ఉన్నాయి.

పేట యార్డులో ధాన్యం క్రయ విక్రయాలు

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం ధాన్యం విక్రయానికి వచ్చింది. ధాన్యం ధరలు ఈ విధంగా ఉన్నాయి.

ధాన్యం	క్వింటాల్	గరిష్ట	కనిష్ట (రూపాయలలో)
వేరుశనగ	703.20	6,119	4,000
ఉలవలు	0.98	4,191	4,191
ఎర్ర కందులు	396.90	7,850	6,600
తెల్ల కందులు	88.69	8,019	6,120
గుర్రం శనిగలు	34.01	6,131	5,980

న్యూస్ బాక్స్

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ

● ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణలో ఎస్పీ యోగేష్‌గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎస్పీ యోగేష్‌గౌతమ్ సూచించారు. సోమవారం నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులను ఆయన స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నలుగురు అర్జీదారులతో ఆయన నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కొడంగల్ ఎత్తిపోతల సర్వే సమాచారం ఇవ్వాలి

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం సర్వేలో భాగంగా అధికారులు సమాచారం లేకుండా తమ భూముల వద్ద కొలతలు తీసుకుంటున్నారని ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆర్డీవో రామచందర్ నాయక్‌ను మక్తల్ మండలం కాట్రేవ్‌పల్లి, ఎర్నాన్‌పల్లి గ్రామాల రైతులు సోమవారం కోరారు. మార్కెట్ విలువ ప్రకారం తమకు నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర నిరసనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజు, మహేష్, నరేష్, జిలాని, సోమన్న ఉన్నారు.

నేడు విద్వత్ సదస్సు

నారాయణపేట న్యూటౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు విద్వత్ సదస్సు నిర్వహించనున్నామని పాఠశాల గౌరవ అధ్యక్షుడు రతంగ్‌పాండురెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, విద్వత్ పరిషత్ విభాగ్ కన్వీనర్ లక్ష్మయ్యగౌడ్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా దక్షిణమధ్య క్షేత్ర విద్యాభారతి జాతీయ శిక్షా సంస్థాన్ అధ్యక్షుడు డాక్టర్ చామర్తి ఉమామహేశ్వర్‌రావు, సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

నేడు గుర్లపల్లిలో రథోత్సవం

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మక్తల్ మండలంలోని గుర్లపల్లి గ్రామంలో యల్లాలింగేశ్వర రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తే చర్యలు

మరికల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించే విధంగా ఇష్టానుసారంగా దుకాణాల ముందు, రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాములు వాహనదారులకు సూచించారు. ప్రతీ సోమవారం సంత రోజున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన

» పరిషత్ కార్యాలయాల వద్ద ప్రదర్శించిన ఎంపీడీవోలు

» 15న ఫైనల్ లిస్ట్



దామరగిద్ద ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితాను చూపిస్తున్న అధికారులు

నారాయణపేట/ఊట్కూర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 136 ఎంపీటీసీ స్థానాలు, 13 జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి సోమవారం ఓటరు జాబితాను జిల్లాలోని పరిషత్ కార్యాలయాల వద్ద ఎంపీడీవోలు ప్రకటించారు. నోటీస్ బోర్డుల వద్ద ఓటర్ల జాబితాలు ఉంచారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఇప్పటికే పంచాయతీల వారీగా జాబితాను సిద్ధం చేశారు. దీనిని ప్రామాణికంగా తీసుకొని అదనంగా వచ్చిన ఓటర్ల సంఖ్యతో తుది జాబితాను సిద్ధం చేసి ప్రకటిస్తారు. మంగళవారం పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా తయారు చేస్తారు. 11 నుంచి 13 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. 13న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు. 14న అభ్యంతరాలు, సూచనల పరిశీలన, అదేరోజు కలెక్టర్ నుంచి అనుమతి పొందుతారు. 15న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు. జిల్లాలో మొత్తం 695 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. జిల్లాలో మొత్తం 3,99,048 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,95,475 మంది, మహిళలు 2,03,569 మంది ఉన్నారు. ఇతరులు నలుగురు ఉన్నారు.

అదేవిధంగా, ఊట్కూర్ పరిషత్ కార్యాలయం వద్ద ఓటరు జాబితాను ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్, ఎంపీవో ఎల్ఎంఎన్.రాజు విడుదల చేశారు. సీనియర్ అసిస్టెంట్ హబీబ్, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



ఊట్కూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఓటరు జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో, అధికారులు

ఆడపడుచుల కుటుంబాలకు పెద్దన్న రేవంత్‌రెడ్డి

» సంక్షేమ పథకాల కోసం దళారులను ఆశ్రయించొద్దు

» అర్హులందరికీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు

» ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మరికల్ మండలం కన్మనూర్ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మరికల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పెళ్లి జరిగిన ఆడపడుచుల కుటుంబాలకు భారం కాకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐదు గ్రామాల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం ఎవరూ దళారులను ఆశ్రయించొద్దని సూచించారు. అనంతరం పలువురు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్ర దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. అంతకుముందు కన్మనూర్‌లో జడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీహరి పదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎం బాలనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

చదువే భవిష్యత్‌కు బాటలు

నర్వ : చదువుతోనే భవిష్యత్ ముడిపడి ఉందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నర్వ మండలం పాతర్‌చేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందిస్తున్న దాత లంకాల కుర్వ మహేష్‌ను, విద్యార్థులందరికి వైట్ యూనిఫామ్‌లు వితరణ చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎస్.రాములును ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఆ తర్వాత ఆయన ఉందెకోడ్ గ్రామంలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతకుముందు నర్వ రైతు వేదికలో 55 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 22 మందికి ఎల్ఓసీలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకుడు మాదిరెడ్డి జలందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎస్.వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మక్తల్‌రూరల్ : మక్తల్ మునిసిపాలిటీలోని రజకవాడకు చెందిన ఆంజనేయులుకు సీఎం సహాయనిధి చెక్కును సోమవారం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, ఎం.నాగరాజు ఉన్నారు.

అలాగే, పారేవుల గ్రామానికి చెందిన మాల వెంకటప్పకు మంజూరైన రూ.75 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు విష్ణువర్దన్‌రెడ్డి, ఫయాజ్‌లు అందజేశారు. గోవర్దన్ ఉన్నారు.

'ప్రజావాణి'కి 20 ఫిర్యాదులు



ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీవో రాంచందర్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకుడు శ్రీరంగరాజన్‌పై దాడిని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని, రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ తీవ్రంగా కృషి చేస్తున్నారని ఇలాంటి సందర్భంలో ఆయనపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

నేటి నుంచి ఎక్లాస్‌పూర్ బాలాజీ స్వామి బ్రహ్మోత్సవాలు

» రేపు శ్రీనివాస కల్యాణం, రథోత్సవం, ఎల్లుండి తిమ్మప్ప జాతర



తిమ్మప్ప ఆలయ ముఖ ద్వారం (అంతర చిత్రంలో) బాలాజీ వేంకటేశ్వరస్వామి

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కొలిచిన వారికి కొంగు బంగారంగా భక్తుల ఆరాధ్య దైవమైన బాలాజీ వేంకటేశ్వర స్వామి(తిమ్మప్ప) బ్రహ్మోత్సవ వేడుకలు నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మాణిక్‌శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. జాతర సందర్భంగా ఈనెల 11న మంగళవారం రాత్రి ప్రభోత్సవం, 12న ఉదయం 11 గంటలకు శ్రీనివాస కల్యాణం, అర్ధరాత్రి 12:30 గంటలకు మహారథోత్సవం వేడుకలు జరుగుతాయి. 13న గురువారం జాతర ఉత్సవాలు, వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహానికి పల్లకీసేవ, అవభృత స్నానం, పాల ఉట్లు తదితర ప్రత్యేక పూజలు జరుగుతాయి. జాతర ఉత్సవాలు గురువారం రావడంతో నారాయణపేట పరిసర పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి బాలాజీ స్వామి(తిమ్మప్ప)ను దర్శించుకుంటారు. తీరితే తిరుపతి తీరకపోతే ఎక్లాస్‌పూర్ గట్టుపై వెలసిన బాలాజీ స్వామిని దర్శించుకోవాలనే నానుడితో ఆర్థికంగానున్న కుటుంబాలు తిరుపతిలోని వెంకన్నను దర్శించుకుంటే.. ఆర్థికంగా లేని పల్లెవాసులు ఈ ఉత్సవాల్లో పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు.

ఘనంగా బీరప్ప ఉత్సవాలు

మరికల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బీరప్ప దేవాలయంలో సోమవారం మాదాసీ కుర్వ కులస్థులు తమ ఇష్టదైవమైన బీరప్ప బండారు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలకు కులస్థుల బంధుమిత్రులు హాజరై కుటుంబీకులకు పసుపు బండారు చల్లి కట్నకానుకలు చెల్లించుకున్నారు. డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి, సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్‌రెడ్డి పాల్గొన్ని పసుపు బండారు చల్లి కులస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

కందెన్‌పల్లిలో విగ్రహాల ప్రతిష్ఠ

దామరగిద్ద, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కందెన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జునస్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన సోమవారం కనుల పండువగా సాగింది. మల్లన్న, కేతమ్మ, మేడలమ్మ, శివలింగం, గణపతి, నంది, నాగులు, నవగ్రహాల ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యస్వామి, శాంతానంద పురోహిత్, ఆదిత్య పరాశ్రీస్వామి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో పాటు, యాదవ సంఘం కార్యక్రమ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా సరస్వతీదేవి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మరికల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సరస్వతీదేవి విగ్రహం, గణపతి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన సోమవారం ఘనంగా జరిగింది. ఆలయంలో వేద పండితులు విశేష పూజలు చేశారు. డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుబాయి రాములు, వీరబసంతు, కానుగంటి కృష్ణయ్య, రాజమూరు కొండారెడ్డి, సాలే కృష్ణయ్య, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివస్వాముల మహా పడిపూజ

మరికల్/మాగనూరు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మరికల్ మండల కేంద్రంలోని నగరేశ్వర దేవాలయంలో సోమవారం జగదీష్ గురుస్వామి ఆధ్వర్యంలో శివస్వాముల మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గ్రామ పురవీధుల గుండా శివస్వాములు కలశంతో పాటు స్వామివారిని ఊరేగించారు. పడిపూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అదేవిధంగా, మాగనూరు మండలం వడ్వాటు గ్రామ సమీపంలోని శివాలయం వద్ద జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచులు రవీందర్, నరసింహులు, ఎంపీటీసీ మాజీ సభ్యులు సుదర్శన్‌గౌడ్, నర్సింహులుగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పేట ఎమ్మెల్యే

» ఆయుష్ డైరెక్టర్‌కు వినతి



ఆయుష్ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట నియోజకవర్గంలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి కలిసి వినతిపత్రం అందించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే పేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధితో పాటు, రైతాంగ సమస్యలను మంత్రికి వివరించారు. అలాగే, ఆయుష్ డైరెక్టర్ చిట్టెం లక్ష్మిని ఆయుష్ కార్యాలయంలో కలిసి పేటలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఆయుష్ డైరెక్టర్, ఎమ్మెల్యే హోదాలు పక్కన పెడితే ఇరువురూ తల్లి, బిడ్డలు కావడం విశేషం.

పెద్దజట్రంలో పోలింగ్ కేంద్రాలు, పాఠశాల తనిఖీ



పెద్దజట్రం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఊట్కూర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మండలంలోని పెద్దజట్రం గ్రామ పోలింగ్ స్టేషన్లతో పాటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సోమవారం ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూత్‌ల వారీగా స్టేషన్లను చూసి వసతులను పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో తరగతుల వారీగా జరుగుతున్న బోధనను చూసి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయాలన్నారు. అలాగే, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నారాయణపేట/మాగనూరు/కృష్ణ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట పట్టణంతో పాటు మండలానికి సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం ఉదయం 11:30 గంటలకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ.సలీం తెలిపారు. అలాగే మండలంలోని లింగంపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. సింగారం గేటు వద్ద ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేస్తారన్నారు. అలాగే మరికల్, ధన్వాడ, దామరగిద్ద మండలాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయా మండలాల్లోని పరిషత్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే అందించనున్నారని వివరించారు.

అదేవిధంగా, మాగనూరు మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద ఉదయం 10:30 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేయనున్నారని తహసీల్దార్ సురేష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

కృష్ణ మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఉదయం 11 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తహసీల్దార్ బి.వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నారాయణపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు డీఈవో గోవిందరాజులు బహుమతులు అందించారు. సోమవారం పేట బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పోటీ పరీక్షల్లో కోస్గి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని తానియా ప్రథమ బహుమతి, ద్వితీయం నిహారిక, తృతీయ బహుమతి మద్దూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని త్రిష మేఘవాణిలు గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. విద్యార్థినులకు డీఈవో మెరిట్ సర్టిఫికెట్లు, షీల్డులు అందించారు. 13 మండలాల నుంచి 39 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

చేనేత కార్మికుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

» సహకార భారతి జిల్లా కన్వీనర్ కెంచి శ్రీనివాస్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

నారాయణపేట రూరల్/ఊట్కూర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నారాయణపేటలో ఈ నెల 13న జరిగే చేనేత కార్మికుల సమావేశాన్ని విజయవంతం చేయాలని సహకార భారతి జిల్లా కన్వీనర్ కెంచి శ్రీనివాస్ కోరారు. సోమవారం నారాయణపేట పట్టణంతో పాటు, పేట మండలం జాజాపూర్, ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామాల్లో పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఆయా చోట్ల ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. 13న జరిగే సమావేశానికి సహకార భారతి అధ్యక్షులు అనంతకుమార్ మిశ్రా, రాష్ట్ర కార్యదర్శి నాగిళ్ల కుమారస్వామిలు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయభాను, జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, బసుదే కిష్టప్ప, రాధాకృష్ణ, యంగలి రఘురాములు, కొంగరి రాములు, బాలప్ప, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

'ఉపాధి హామీ కార్డు లింక్‌ను ఎత్తివేయాలి'

నారాయణపేటటౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ కార్డు లింక్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ ఏవో జయసుధకు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులను ఎంపిక చేస్తామంటూనే ఉపాధి హామీ కార్డు లింక్ పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ నిబంధన ఎత్తివేసి భూమిలేని వ్యవసాయ కూలీలందరికి తక్షణమే ఇందిరమ్మ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాములు, సహాయ కార్యదర్శులు హాజీమలంగ్, కనకరాయుడు, పీవైఎల్ జిల్లా నాయకులు బాలు, గోవర్దన్‌రెడ్డి, అంజి తదితరులున్నారు.

మా భూములు కాపాడండి సారూ..

» మాజీ ఎమ్మెల్యేకు దామరగిద్ద తండావాసుల మొర



తండావాసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.రెడ్డి

నారాయణపేటటౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా జయమ్మ చెరువును నీటితో అక్కడి నుంచి పైపులైన్ ద్వారా కాన్కుర్తికి లిఫ్టు చేసేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తమ భూములను లాక్కోవాలని చూస్తున్నారని దామరగిద్ద తండావాసులు సోమవారం మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని కలిశారు. తమ భూములను కాపాడాలని వేడుకున్నారు. స్పందించిన ఆయన పోరాడుతానని తెలిపారు.